GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 94 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం 08-12-2024 | పేజీలు : 3

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

కేసీఆర్‌ను ఆహ్వానించిన పొన్నం

టీ మీడియా, డిసెంబర్ 7,ఎర్రవల్లి:

తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో కలిశారు. ఎల్లుండి సచివాలయం ప్రాంగణంలో జరగనున్న తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయనను ఆహ్వానించారు. తన ఫాంహౌస్‌కు వచ్చిన మంత్రిని కేసీఆర్ మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకి కూడా మంత్రి ఆహ్వానం అందించనున్నారు.సచివాలయంలో ఈ నెల 9న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనుంది. ఈ విగ్రహావిష్కరణకు మాజీ సీఎం కేసీఆర్ ను, కేంద్రమంత్రులను ఆహ్వానిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ ఇదివరకే చెప్పారు.

రాష్ట్రానికి మరో మణిహారం



- యాదాద్రి పవర్ ప్లాంట్
- జాతికి అంకితం చేసిన సీఎం రేవంత్ రెడ్డి!
- నిర్వాసితులకు పునరావాసం.. ఉపా

టి మీడియా, డిసెంబర్ 7,హైదరాబాద్ బ్యూరో:

తెలంగాణ సిగలో మరో మణిహారం చేరింది. విద్యుత్తు సరఫరాలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నంబర్‌వన్ స్థానంలో నిలువనుంది. సూపర్ క్రిటికల్ టెక్నాలజీ తో దేశంలో ప్రభుత్వ రంగంలో అతిపెద్ద థర్మల్ విద్యుత్ కేంద్రంగా యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ అవతరించింది. దేశ విద్యుత్ రంగానికి దేశానికి కలికితురాయిగా నిలిచిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ను సీఎం రేవంత్ రెడ్డి జాతికి అంకితం చేశారు. కేసీఆర్ కలల ప్రాజెక్టు.. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ రాష్ట్రానికి ఆశాదీపమైంది.రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేకుండా నిరంతరాయంగా వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేసి మిగులు విద్యుత్తు కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో గత రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టింది. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద సూపర్ క్రిటికల్ టెక్నాలజీతోనిర్మాణాన్ని తెలంగాణ జెన్కో చేపట్టింది. నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో ఐదు యూనిట్లకు జూన్ 26, 2017న కేంద్ర పర్యావరణ శాఖ అనుమతినిచ్చింది. అదే ఏడాది అక్టోబరు 17న రూ.29 వేల కోట్ల అంచనా వ్యయంతో జెన్ కో నిర్మాణం ప్రారంభించి.. భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ (బీహెచ్ఇఎల్)కు నిర్మాణ బాధ్యతలు అప్పగించింది. పవర్ ప్లాంట్ నిర్మాణం అనుకున్న గడువుకన్నా రెండేళ్లు అదనం కావడంతో అంచనా వ్యయం రూ.29,500 కోట్ల నుంచి రూ.34,500 కోట్లకు పెరిగింది.

ప్లాంట్ నిర్మాణంలో ఎన్నో సవాళ్లు..

యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగాయి. ఒకవైపు పనులు ఊపందుకుంటున్న సమయంలోనే ప్లాంట్ నిర్మాణంలో ప్రభుత్వం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది. ఈ ప్లాంట్ లో 50 శాతం దేశీయ బొగ్గును, 50 శాతం విదేశీ బొగ్గును వినియోగించాల్సి ఉండగా, దానికి విరుద్ధంగా నూటికి నూరు శాతం దేశీయ బొగ్గును వినియోగించనుందని రెండు స్వచ్ఛంద సంస్థలు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కి ఫిర్యాదు చేశాయి. దీంతో ఎన్జీటి యాదాద్రి పవర్ ప్లాంట్ రెండో దశ నిర్మాణానికి పర్యావరణ అనుమతులను నిలిపివేసింది. మరోవైపు కరోనా మహమ్మారితో 10వేల మంది కార్మికులు స్వరాష్ట్రాలకు వెళ్లిపోవడంతో రెండేళ్ల పాటు నిర్మాణ పనులు నిలిచిపోయాయి.

పనుల స్పీడ్‌ను పెంచిన ప్రభుత్వం

రాష్ట్రంలో ప్రభుత్వం మారి కాంగ్రెస్ సర్కార్ ఏర్పడింది. యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణానికి ఎన్జీటీ క్లియరెన్స్‌ను తీసుకోవడంతోపాటు, ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. విద్యుత్ ఉత్పత్తికి ఏటా అవసరమయ్యే 3.5 టీఎంసీల నీటిని టెయిల్ పాండ్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నుంచి 22 కిలోమీటర్ల పైపు లైన్ తో చేపట్టిన రిజర్వాయర్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. బొగ్గు రవాణా కోసం సమీపంలో జాన్‌పహాడ్ రైల్వే క్రాసింగ్ నుంచి ప్లాంట్ వరకు రూ.100 కోట్ల వ్యయంతో 8కి.మీ రైల్వేలైన్ నిర్మించారు. ప్రతిరోజు ప్లాంట్‌కు అవసరమయ్యే 50 వేల టన్నుల బొగ్గును రామగుండం నుంచి YTPS కు తరలిస్తున్నారు. దక్షిణాదిలో ప్రభుత్వ రంగంలో అతిపెద్దదైన యాదాద్రి పవర్ ప్లాంట్.. మొదటి, రెండో యూనిట్ల నుంచి పూర్తి స్థాయిలో కాంతులు విరజిమ్మనుంది. ప్లాంట్ పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు సందర్శించి అధికారులతో ఎప్పటికప్పుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్షిస్తున్నారు.

మొదటి, రెండవ యూనిట్లు ట్రయల్ రన్ సక్సెస్..

దశలవారీగా విద్యుత్ ఉత్పత్తిని చేపట్టి గ్రిడ్?కు అనుసంధానం చేసేందుకు మార్గం సుగమమైంది. హైటెన్షన్ విద్యుత్‌లైన్ టవర్ల నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఈ నెలాఖరులోగా మూడు యూనిట్లలో పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసే లక్ష్యంతో అధికారులు పనులను యుద్ధ ప్రాతిపదికన పురోగతి సాధిస్తున్నారు. అందులో భాగంగానే మొదటి, రెండవ యూనిట్లలోని యాక్సిలరీ బాయిలర్లల్లో లైట్ అప్ చేసి ట్రయల్ రన్ నిర్వహించారు. బొగ్గుకు ప్రత్యామ్నాయంగా ఇంధనాన్ని ఉపయోగించి అధికారులు ట్రయల్ రన్ విజయవంతంగా నిర్వహించారు. 275 మీటర్ల ఎత్తు గల చిమ్నీ ద్వారా వాయువును విడుదల చేస్తూ ట్రయల్ రన్ లో భాగంగా ప్రాథమిక పరీక్షలను పూర్తి చేశారు. ప్లాంట్ నిర్మాణ పనులు 90 శాతం పూర్తి కావడంతో విద్యుత్ కాంతులు పంచేందుకు పవర్ ప్లాంట్ సిద్ధమైంది. ప్లాంటుకు అనుసంధానంగా రైల్వేలైన్లు పూర్తికావడంతో ప్లాంట్ ద్వారా తెలంగాణకు 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది.

నిర్వాసితులకు పునరావాసం.. ఉపాధి..

దామరచర్ల మండలంలోని వీర్లపాలెం, కొత్తపల్లి, మోదుగుల తండా, కపూర్ తండాల్లో మొత్తం 4,569 ఎకరాలను జెన్కో సేకరించింది. ఇందులో ప్రైవేటు వ్యక్తులకు చెందిన 1,012 ఎకరాలున్నాయి.రెండు తండాల్లోని 173 కుటుంబాలను పూర్తిగా ఖాళీ చేయించింది. మరోచోట ఇళ్లు కట్టించి ఇచ్చింది. భూ నిర్వాసితులకు కేసీఆర్ సర్కార్ ఎకరానికి రూ.6 లక్షలు పరిహారం అందించింది. అయితే పరిహారంతో పాటు దశలవారీగా యువతకు ఉపాధి అవకాశాలు ప్రభుత్వం కల్పిస్తోంది.

ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్..

తెలంగాణ విద్యుదుత్పత్తి సంస్థ (జెన్‌కో) రూ.928.52 కోట్ల అంచనాతో ఈ ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిపను నిర్మించనుంది. మొత్తం 3,52,771.02 చ.మీ.ల విస్తీర్ణంలో ఈ టౌన్‌షిప్ నిర్మాణం జరగనుండగా, 2,21,903.67 చ.మీ.ల విస్తీర్ణంలో నివాస గృహ సముదాయాలతో టౌన్ షిప్ ను నిర్మించనున్నారు. పవర్ ప్లాంట్ పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించే 2025 మార్చి నాటికి వేల సంఖ్యలో ఇంజనీరింగ్ అధికారులు, ఉద్యోగులు, ఇతర కార్మికులు ఇక్కడ రాత్రింబవళ్లు పనిచేయనున్నారు. వీరంతా తప్పనిసరిగా స్థానికంగా నివాసం ఉండాల్సి రావడంతో టౌన్‌షిపను జెన్‌కో నిర్మిస్తోంది. 11 అంతస్తుల బహుళ అంతస్తుల సముదాయాల్లో ఈ క్వార్టర్లు ఉండనున్నాయి.

రాష్ట్రానికి ఆశాదీపమైన కేసీఆర్ కలల ప్రాజెక్టు.. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్..

కేసీఆర్ కలల ప్రాజెక్టు.. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ రాష్ట్రానికి ఆశాదీపం కానుంది. వివిధ రాష్ట్రాలు, సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు ముగియనున్న నేపథ్యంలో ఆ లోటును భర్తీ చేసేందుకు యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ఆశాదీపం కానున్నది. రాష్ట్ర విద్యుత్తు అవసరాల కోసం ఇతర రాష్ట్రాల పవర్ ప్లాంట్లతో చేసుకున్న కీలక ఒప్పందాల గడువు రెండు, మూడేండ్లలోనే ముగియనుంది. 2024- 25లో 2,284 మెగావాట్లు, 2025 -26లో 2,400 మోగావాట్ల విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు ముగుస్తాయి. వీటితో పాటు మరో 2,899 మెగావాట్ల సోలార్ విద్యుత్తు వినియోగ ఒప్పందాలు సైతం ముగియనున్నాయి. రామగుండం యూనిట్ -7కు చెందిన 87.76 మెగావాట్ల ఒప్పందం 2026 -27లో ముగియనుంది. 2028-29లో 583.9 మెగావాట్ల సింహాద్రి ఒకటో దశ ఒప్పందం ముగియనుండగా, అదే ఏడాదిలో వెయ్యి మెగావాట్ల ఛత్తీస్‌గఢ్ ఒప్పందం గడు వు సైతం 2028-29లో ముగియనుంది. ఈ నేపథ్యంలో యాదాద్రి పవర్ ప్లాంట్ రాష్ట్రాన్ని విద్యుత్తు కష్టాల నుంచి బయట పడేయనుంది.

2025 మార్చినాటికి పూర్తి స్థాయిఉత్పత్తి..

ప్లాంట్ లోని 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన రెండవ యూనిట్ ను సీఎం రేవంత్ రెడ్డి విద్యుత్ గ్రిడ్ కు అనుసంధానం చేసి ప్లాంటును జాతికి అంకితం చేశారు. ఈ నెలాఖరు నాటికి మూడు యూనిట్ల ద్వారా 2,400 మెగావాట్ల విద్యుదుత్పత్తిని ప్రారంభించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మిగతా రెండు యూనిట్లను మార్చి 2025 నాటికి పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసి రాష్ట్రానికి వెలుగులు విరజిమ్మేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి ఉన్నారు.మొత్తానికి యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ పురోగతి సాధించడం పట్ల సర్వత్ర అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రానికి విద్యుత్ వెలుగులు వీరజిమ్ముతూ యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ విద్యుత్.. రాష్ట్రానికి మరో మణిహారంగా నిలుస్తోంది.

క్రియేటివ్‌గా ఆలోచించండి..

- మీ సమస్యల్ని పరిష్కరిస్తా
- విద్యార్థులకు డిప్యూటీ సీఎం హామీ

టీ మీడియా, డిసెంబర్ 7,కడప :

ప్రతి ఒక్కరూ క్రియేటివ్ గా ఆలోచించాలని, స్వశక్తితో ఎదిగి ఉన్నత శిఖరాలకు చేరాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విద్యార్థులకు ఉద్బోధ చేశారు. 'రాయలసీమ అంటే చదువుల నేల. ఒకప్పుడు రాయలసీమలో అత్యధికంగా లైబ్రరీలు ఉండేవి. ఎంతోమంది మహానుభావులు రాయలసీమ నుంచి వచ్చారు. అలాంటి రాయలసీమకు పునర్ వైభవం రావాలి' అని అన్నారు. 2014.. -19 మధ్య ఉద్దానం సమస్యను బయటకు తీసుకొచ్చినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు రూ. 61 కోట్లతో ఉద్దానం ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లారని తెలిపారు. కడప ప్రాంతం నుంచి ఇద్దరు సీఎంలు అయ్యారు కనుక ఈ ప్రాంతంలో ఇక సమస్యలు తీరిపోయి ఉంటాయనుకున్నానని అయితే, కడపలో ఇంత నీటి సమస్య ఉందని అనుకోలేదని పవన్ పేర్కొన్నారు. అనంతరం విద్యార్థుల సృజనాత్మకతను ప్రసంసించారు.వెనుకపడిన సెక్షన్ విద్యార్థులతో మాటామంతీ పంచుకున్నారు. కడప మున్సిపల్ కార్పోరేషన్ హైస్కూల్ లో శనివారం పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో డిప్యూటీ సీఎం పాల్గొన్నారు. తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలలోకి ప్రవేశించగానే పదవ తరగతి విద్యార్థులు తయారు చేసిన రైల్వే రోప్ ఎలివేటర్ ప్రాజెక్ట్ ను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ.. ప్రతి ఒక్కరూ సృజనాత్మకతతో ఆలోచించాలని సూచించారు. అనంతరం తరగతి గదిలో ప్రతి విద్యార్థిని పలకరించి విద్యార్థుల ప్రావీణ్యతను అడిగి తెలుసుకున్నారు. క్లాస్ రూమ్ లో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారని టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. క్లాస్ రూమ్ లో ఉన్న డిజిటల్ బోర్డును పరిశీలించారు. ప్రధానంగా రెజ్లింగ్, ఆర్చరీ, క్రికెట్ వంటి క్రీడల్లో రాష్ట్ర స్థాయి ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులను అభినందించారు.

ఆటలకు సదుపాయాల్లేవు : విద్యార్థుల నిస్పృహ

ఈ సందర్భంగా విద్యార్థులు తమ సమస్యలను డిప్యూటీ సీఎం దృష్టికి తెచ్చారు. ప్రాక్టీస్ చేసుకునేందుకు సరైన క్రీడా పరికరాలు, వసతులు లేవని విద్యార్థులు ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా బాలికలకు సరైన ప్రాధాన్యం ఇవ్వడం లేదని చెప్పారు. శిక్షణ క్యాంపులు కూడా నిర్వహించడం లేదన్నారు. దీనిపై స్పందించిన పవన్ ఎందుకలా జరుగుతోంది ?, బాలురు, బాలికలకు సమ ప్రాధాన్యం ఇవ్వాలి కదా? అంటూ ప్రశ్నించారు. మీ సమస్యలను పరిష్కరిస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. అందరూ బాగా చదవాలని స్వసక్తితో ఎదిగి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.

ప్రతి విద్యార్థికి ఆత్మీయ పలకరింపు...

అనంతరం పింగళి వెంకయ్య బ్లాక్ 8వ తరగతి డి సెక్షన్ నందు విద్యార్థులతో మాట్లాడారు. అక్కడి నుంచి మహాత్మా గాంధీ బ్లాకు ఆరవ తరగతి సి సెక్షన్ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ప్రతి బెంచ్ దగ్గరికి వెళ్లి ఆప్యాయంగా విద్యార్థుల పేర్లు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కరచాలనం చేశారు. చంద్రిక అనే విద్యార్థి వేసిన పవన్ కళ్యాణ్ పెన్సిల్ ఆర్ట్ ను ఆయనకు అందజేయగా, దానిపై సంతకం చేసి విద్యార్థికి ఇచ్చారు.అయితే విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు సైతం పవన్ ను చూసిన ఉత్సాహంతో ఆయన ఆటోగ్రాఫ్ తీసుకునేందుకు ఎగబడ్డారు. అదేవిధంగా తరగతి గది బయట నుంచి జై పవన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు, కేకలు వినిపించడంతో ఆయన తరగతి గదిలో కూర్చోలేక బయటకు వెళ్లారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల తల్లిదండ్రులు వేసిన రంగోలి ముగ్గులను ఆయన పరిశీలించి వారితో సెల్ఫీలు దిగారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్ బోర్డు నందు సంతకం చేశారు.

ఉద్యోగ భద్రత కల్పించండి..

20 ఏళ్లుగా పాఠశాలల్లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్, మండల్ ఇన్ఫర్మేషన్ సిస్టం కోఆర్డినేటర్ లుగా పనిచేస్తున్నామని మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఉద్యోగులు విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు సీఎం పవన్ కు వినతి పత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన ఆయన పవన్ పరిశీలిస్తామని, తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా పోలీస్ శాఖ రూపొందించిన డ్రగ్స్ రహిత సమాజం కోసం అనే వాల్ పోస్టర్లను పవన్ ఆవిష్కరించారు.

ఉప ముఖ్యమంత్రికి ఘన స్వాగతం !

మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ లో పాల్గొనేందుకు కడపకు వచ్చిన డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ కు ఘన స్వాగతం లభించింది. శనివారం ఉదయం హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం నుంచి బయలుదేరిన ఆయన ఉదయం 11.00 గంటలకు కడప విమానాశ్రయంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు.

ఎంవీఏ కూటమికి షాక్

వైదొలగిన సమాజ్‌వాదీ పార్టీ

టి మీడియా, డిసెంబర్ 7, డిసెంబర్ 7,ముంబై:

మహారాష్ట్రలో ప్రతిపక్షమైన మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమికి సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) షాక్ ఇచ్చింది. ఆ కూటమి నుంచి ఎస్పీ పార్టీ వైదొగాలని నిర్ణయించుకున్నట్లు ఎస్పీ ఎమ్మెల్యే అబూ అజ్మీ శనివారం ప్రకటించారు. ఈ కూటమిలోని శివసేన (యుబిటి) హిందూత్వ అజెండాను అవలంబించడంతోనే ఎస్పీ పార్టీ వైదొలుగుతున్నట్లు ఆయన తెలిపారు.కాగా, 'మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే స్థానాల విషయంలోనూ, ఆ తర్వాత ఎన్నికల ప్రచారంలోనూ ఎంవిఏ కూటమిలో సమన్వయం లేదు. అసెంబ్లీ ఎన్నికలలో ఓటమి తర్వాత, శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే అంతర్గత సమావేశంలో హిందుత్వ అజెండాను దూకుడుగా కొనసాగించాలని తన నాయకులు, పార్టీ కార్యకర్తలకు చెప్పారు. ఈ చర్యల్లో భాగంగానే డిసెంబర్ 6న బాబ్రీ మసీదు కూల్చివేతకు అనుకూలంగా ఆ పార్టీ సోషల్ మీడియాలో సందేశాన్ని పోస్ట్ చేసింది. దీన్ని మేం సహించబోం. శివసేన పార్టీ వైఖరితోనే మేం ఎంవీఏతో కొనసాగకూడదని నిర్ణయించుకున్నాం' అని ఆయన అన్నారు. అసెంబ్లీ సమావేశాలను ప్రతిపక్ష ఎమ్మెల్యేలు బహిష్కరించారు. అయితే ఎంవిఏ ఎమ్మెల్యేల పిలుపును ధిక్కరించి సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యేలు అటూ అసిమ్ అజ్మీ, రైస్ షేక్‌లు ఈరోజు ప్రమాణస్వీకారం చేశారు.

కోడెలను విక్రయించినట్లు వార్తల్లో నిజం లేదు

-మంత్రి కొండా సురేఖ

- ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం..

టీ మీడియా, డిసెంబర్ 7,వేములవాడ :వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని కోడెలను అక్రమంగా విక్రయించినట్లు వచ్చిన వార్తల్లో నిజంలేదని శనివారం అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ తేల్చి చెప్పారు. ప్రభుత్వం పై బురదజల్లే రీతిలో కుట్రపూరితంగా ప్రచారమవుతున్న తప్పుడు వార్తలను మంత్రి సురేఖ ఖండించారు. గత ప్రభుత్వ హయాంలో వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులు సమర్పించిన కోడెల సంఖ్య పెరుగుతుండటంతో కోడెల నిర్వహణ భారంగా మారి చాలా కోడెలు మరణించిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో భక్తుల విన్నపాల మేరకు మొక్కుల రూపంలో భక్తులు సమర్పించిన కోడెల నిర్వహణ నిమిత్తం విధివిధానాలను రూపొందించేందుకు ఆరు నెలల క్రితం మేలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, వేములవాడ ఆలయ ఈవో కన్వీనర్ గా, పలువురు ఇతర సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటి మార్గదర్శకాలను రూపొందించినట్లు మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఈ మేరకు జీవో విడుదల చేసిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ఈ మార్గదర్శకాల ప్రకారం పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్, సంబంధిత మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ధ్రువీకరణ పత్రం వుంటేనే పంపిణీ చేస్తున్నట్లు మంత్రి సురేఖ గుర్తు చేశారు. ధ్రువీకరణ పత్రాలు నిబంధనలకు అనుగుణంగా వుంటేనే ఒక రైతుకు రెండు కోడెల చొప్పున మాత్రమే ఇస్తున్న విషయాన్ని మంత్రి సురేఖ తెలిపారు.

అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కోడెల సంరక్షణ కోసం గోశాలలో సిసి ఫ్లోరింగ్, సరిపడా షెడ్లు, తాగునీటి వసతి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. మూగజీవాల పై తమ ప్రభుత్వానికున్న శ్రద్ధ అటువంటిది మంత్రి అన్నారు. ఎంతో నిబద్ధతతో గోశాలల నిర్వహణ, గోవుల సంరక్షణను చేపడుతున్న పరిస్థితుల్లో కోడెలను అక్రమంగా విక్రయించారని వచ్చిన వార్తలు వట్టి

మిగతా 3లో..

భూ ప్రకంపనలు.. తీవ్రత 3.0గా నమోదు



టీ మీడియా, డిసెంబర్ 7,మహబూబ్‌నగర్:

తెలంగాణను మరోసారి భూప్రకంపనలు వణికించాయి. మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో శనివారం మధ్యాహ్నం కొద్ది సెకండ్ల పాటు భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 3.0గా నమోదైనట్లు అధికారులు తెలిపారు. కౌకుంట్ల మండలం దాసరిపల్లి సమీపంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు.మూడు రోజుల కిందట కూడా తెలుగు రాష్ట్రాల్లో భూప్రకంనపలు సంచలనం సృష్టించాయి. రిక్టర్ స్కేలుపై 5.3 తీవ్రతతో వచ్చిన ఈ భూకంపం కారణంగా తెలంగాణలోని హైదరాబాద్, హనుమకొండ, వరంగల్, కరీంనగర్, సిద్దిపేట, నల్గొండ, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో ఏడు సెకండ్ల దాకా భూ ప్రకంపనలు వచ్చాయి.

రాములమ్మ ఎందుకీ మౌనం?

వివరాలు 3లో..

చెరువులోకి దూసుకెళ్లిన కారు

ఐదుగురి మృతి

టీ మీడియా, డిసెంబర్ 7,భూదాన్ పోచంపల్లి :
తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. భూదాన్ పోచంపల్లి మండలం జలాల్‌పూర్ వద్ద కారు అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్లింది. శనివారం తెల్లవారుజామున 4.30 గంటలకు ఈ ఘటన జరిగింది. కారు చెరువులో మునిగిపోవడంతో ఐదుగురు యువకులు మృతిచెందారు. పోలీసులు వారి మృతదేహాలను వెలికితీశారు.

మధ్యం మత్తులోనే..

మృతులు హైదరాబాద్ హయత్?నగర్?లోని ఆర్టీసీ కాలనీకి చెందిన హర్ష, దినేశ్, వంశీ, బాలు, వినయ్‌గా గుర్తించారు. మృత దేహాలను భువనగిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాద సమయంలో కారులో ఆరుగురు యువకులున్నారు. మణికంఠ యాదవ్ అనే వ్యక్తి కారు అద్దాలు పగులగొట్టి సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారు.కాగా, వీరు హైదరాబాద్ నుంచి భూదాన్ పోచంపల్లికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులంతా 20 నుంచి 21 ఏళ్ల వయసులోపు వారే. శుక్రవారం రాత్రి ఇంట్లో నుంచి వీరంతా బయలుదేరినట్లు సమాచారం. మద్యం మత్తులోనే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై భూదాన్ పోచంపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బీఆర్ఎస్ పోరాట ఫలితంగానే

తెలంగాణకు నవోదయ విద్యాలయాలు

- బీఆర్ఎస్ లోక్‌సభ పక్ష మాజీ నేత నామ నాగేశ్వరరావు

టీ మీడియా, డిసెంబర్ 7, ఖమ్మం:
తెలంగాణ రాష్ట్రానికి ఏడు నవోదయ విద్యాలయాలు మంజూరు కావటం బీఆర్ఎస్ పోరాట ఫలితమేనని బీఆర్ఎస్ లోక్‌సభ పక్ష మాజీ నేత నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. తెలంగాణకు 21 నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలని తాము కోరితే కేంద్రం ఏడు నవోదయ విద్యాలయాలను మాత్రమే మంజూరి చేసిందన్నారు. ఈ మేరకు శనివారం లోక్‌సభ పక్ష మాజీ నేత, ఖమ్మం మాజీ ఎంపి ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన సౌలభ్యం కోసం, ప్రజల సౌకర్యార్థం 2016 సంవత్సరంలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు అనుసరించి నూతనంగా ఏర్పడిన జిల్లాలో నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని 17వ లోక్‌సభ లో నామ కేంద్ర మంత్రులకు లేఖలు రాయడంతో పాటు పలుమార్లు పార్లమెంట్ సమావేశాల్లో ప్రత్యేకించి మాట్లాడటం, ప్రశ్నలు కూడా సంధించిన సందర్భాన్ని మాజీ ఎంపీ నామ గుర్తు చేశారు. నూతన జిల్లాలు ఏర్పాటుకు ముందు రాష్ట్రం లో కేవలం 9 జిల్లాల్లోనే నవోదయ విద్యాలయాలు ఉండేవని మిగిలిన జిల్లాల్లో కూడా నవోదయ విద్యాలయాలు మంజూరు కావాలని ఆ సమయంలోనే సీఎం కేసీఆర్ కూడా ప్రధానికి లేఖ రాశారని నామ గుర్తుచేశారు.

Nama Nageswar Rao
Member of Parliament, Lok Sabha
Floor Leader
Telangana Rashtra Samithi - TRS
Khammam
Committee on Commerce

Dy.No.191 /SLP (KM)/2020 Date: 14.07.2020

Respected Sir, Kindly find attached a letter, Regarding

Sub :- Establishment of 21 New Jawahar Navodaya Vidyalayas (JNV) in Telangana State - Regarding.

Reference to the subject cited above, it is hereby requested for the establishment of 21 New Jawahar Navodaya Vidyalayas (JNV) in Telangana State as per the policy of Government of India, one Jawahar Navodaya Vidyala (JNV) has to be established in each of the districts all over the country.

Government of Telangana has reorganized the districts in the year 2016 to make the governance more responsive to the needs and aspirations of the population to act as growth engines and more efficient delivery of services of Telangana State.

Jawahar Navodaya Vidyalayas are providing access to quality middle and secondary education to the students in rural areas, irrespective of their economic status. State Government will provide suitable required land for establishing 21 Jawahar Navodaya Vidyalayas.

I, therefore, request you to sanction 21 Jawahar Navodaya Vidyalayas to cover each of the Districts as mentioned below:

Sl. No.	District	Sl. No.	District
1	Adilabad	12	Nirmal
2	Bhadradri Kothagudem	13	Nizamabad
3	Jagtial	14	Peddapally
4	Jangaon	15	Rajanna Sircilla
5	Jayashankar Bhoopalapally	16	Sangareddy
6	Jogulamba Gadwal	17	Siddipet
7	Mahabubabad	18	Suryapet
8	Mahabubnagar	19	Vikarabad
9	Mancherial	20	Wanaparthy
10	Medak	21	Yadadri (Bhuvanagiri)
11	Medchal - Malkajgiri		Yadadri Bhuvanagiri

Our Hon'ble Chief Minister has written several letters to our Hon'ble

Therefore, I once again request you to sanction the above 21 the earliest.

To
Shri Hamesh Pakhriyal Nishank Ji,
Minister of Human Resource Development,
Government of India,
NEW DELHI.

Room No.123, Parliament House, New Delhi - 110001, Mob.: +91-9492648888

File copy

(NAMA NAGESWAR RAO)

పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ గళం వినిపించిన నామ

పార్లమెంట్ కు ఎన్నిక అయిన నాటి నుండే తెలంగాణ గళం వినిపించిన నామ అందులో భాగంగా 2019 లోక్‌సభలో బోధన సిబ్బంది రిజర్వేషన్ బిల్లు-2019 పై చర్చ సందర్భంగా కూడా నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని కోరానని గుర్తు చేశారు. 2022 మార్చిలో నూతనంగా ఏర్పడిన జిల్లాలకు నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొత్త జిల్లాలు ఏర్పడి ఏళ్లు గడుస్తున్నప్పటికీ ఇంకా నూతన జిల్లాలలో కేంద్రీయ, నవోదయ విద్యాలయాలు ఏర్పాటు జరగలేదని అందుకే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం తోపాటుగా ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, నిజామాబాద్, సంగారెడ్డి,

మెదక్, రాజన్న సిరిసిల్లా, జగిత్యాల, పెద్దపల్లి, వరంగల్ రూరల్, జనగాం, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, సూర్యపేట, యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల, వికారాబాద్, మెడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాల్లో నవోదయ విద్యాలయాల ఏర్పాటు కోసం పలుమార్లు కోరడం జరిగిందన్నారు.

వెనుకబడిన ప్రాంతాల విద్యాభివృద్ధి

ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నవోదయ విద్యాలయం ఏర్పాటు వలన రాష్ట్రంలోనే అత్యధిక షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు జనాభా కలిగిన ఈ జిల్లాలో గిరిజనుల అక్షరాస్యత స్థాయి పెరుగుతుందని, అక్కడి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి రావడం తో పాటు అన్ని వర్గాల విద్యార్థులకు మరింత ప్రయోజనకరంగా ఉంటుందని నామ పేర్కొన్నారు. అంతే కాకుండా సింగరేణి, హెవీ వాటర్ ప్లాంట్, నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వంటి సంస్థల ఉద్యోగుల పిల్లలకు నాణ్యమైన విద్య అవసరమని, కొత్త విద్యాలయాలతో విద్యారంగ అభివృద్ధి సులభమవుతుందని తెలిపారు. ఈ నవోదయ విద్యాలయాల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులకు అందుబాటులోకి తెస్తే గ్రామీణ, గిరిజన ప్రాంత ప్రతిభావంతులైన విద్యార్థులకు పెద్ద ప్రోత్సాహం లభిస్తుందని నామ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం మంజూరైన కొత్త ఏడు

భౌతిక కాయానికి నివాళులర్పించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 7, వనపర్తి బ్యూరో:
శ్రీరంగాపురం పట్టణ కేంద్రంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏం రాజేంద్ర ప్రసాద్ యాదవ్ నానమ్మ మార్క వరలక్ష్మమ్మ (102) సంవత్సరాల వృద్ధురాలు అనారోగ్యంతో శినివారం తుది శ్వాసని వదలడం జరిగింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి వారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో కాల్పుల కలకలం

- వ్యాపారిని కాల్చి చంపిన దుండగులు

టీ మీడియా, డిసెంబర్ 7,ఢిల్లీ:
దేశ రాజధాని ఢిల్లీలో కాల్పుల ఘటన కలకలం సృష్టించింది. షహదారాలోని విశ్వాస్ నగర్‌లో ఓ వ్యాపారిని దుండగులు కాల్చిచంపారు. వ్యాపారవేత్తలు ఉదయం మార్నింగ్ వాక్ కోసం బయటకు వెళ్లారు. ఇంతలో బైక్‌పై వచ్చిన దుండగులు ఈ దారుణానికి పాల్పడ్డారు. కాల్పుల్లో వ్యాపారి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్పందించిన స్థానికులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. ఈ సంఘటనపై సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. 52 ఏళ్ల సునీల్ జైన్ యమునా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో మార్నింగ్ వాక్ చేసి, స్కూటీపై తన ఇంటికి వెళుతుండగా కాల్పులు జరిగాయి. బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు సునీల్‌పై కాల్పులు జరిపినట్లు సమాచారం. ప్రస్తుతం సీసీటీవీ ద్వారా నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. బైక్‌పై వెళ్తున్న దుండగులు వ్యాపారిని లక్ష్యంగా చేసుకుని 6 - 7 రౌండ్లు కాల్పులు జరిపారు. బుల్లెట్ కారణంగా వ్యాపారి తీవ్రంగా గాయపడి రోడ్డుపై కుప్పకూలిపోయాడు. అనంతరం స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. గుర్తు తెలియని వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పోలీసు అధికారి తెలిపారు.కాల్పుల ఘటనతో ఆ ప్రాంతంలో భయాందోళన నెలకొంది. ఘటనపై స్థానికుల నుంచి పోలీసులు సమాచారం సేకరించారు. మృతుడి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు పోలీసులు తెలిపారు. నిందితులను వీలైనంత త్వరగా పట్టుకుంటామని పోలీసులు చెబుతున్నారు. మృతుడి కుటుంబ సభ్యులను పోలీసులు విచారించారు. వ్యాపారికి ఎవరితోనైనా పాత వివాదాలు ఉన్నాయా అని ఆరా తీశారు. వ్యాపారవేత్త మొబైల్‌లోని కాల్ వివరాలను కూడా విశ్లేషించడానికి పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షులను సన్మానించిన జిల్లెల

టీ మీడియా, డిసెంబర్ 7, వనపర్తి బ్యూరో :
యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధించిన వనపర్తి మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల చంద్రశేఖర్, శ్రీరంగాపురం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగాధర్ యాదవ్, గోపాల్ పేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శశికాంత్, రేవెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేష్, పెబ్బేరు మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అనిల్, ఖిల్లా గణపురం మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ నరేష యాదవ్ వనపర్తి అసెంబ్లీ ఉపాధ్యక్షులు మతిన్, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ రణధీర్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నందిమల్ల కిరణ్ వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ కొత్తగా వనపర్తి జిల్లా మీడియా కమ్యూనికేషన్ పురుషోత్తం యాదవ్, నియమించబడ్డ యువజన కాంగ్రెస్ నాయకులను వనపర్తి నియోజకవర్గం యువ నాయకులు ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి శాలువాలతో సత్కరించి అభినందించి వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలియచేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా, ఎన్ఎస్యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులకు మద్దతు

- మాజీ మంత్రిసింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 7, వనపర్తి బ్యూరో :
సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు శుక్రవారం నుండి తమ డిమాండ్స్ నేరవేర్చాలని చేస్తున్న రిలే నిరాహారదీక్షల శిబిరాన్ని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సందర్శించి ప్రసంగించారు.భావి తరాలకు బంగారు బాటలు వేసే విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు కనీస ఉద్యోగ భద్రత లేకుండా జీవితములో అనేక సమస్యలు ఎదుర్కుంటున్నారని అన్నారు.దాదాపు 19600 మంది ఉద్యోగులు పాఠశాల విద్యా అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని వారి న్యాయమైన డిమాండ్స్ నేరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల ప్రతినిధులు నిరంజన్ రెడ్డితో మాట్లాడుతూ మాపై ప్రేమతో శిబిరాన్ని సందర్శించి మాకు సంఘీభావం తెలియజేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

తమ న్యాయమైన డిమాండ్స్

సమగ్ర శిక్షా ఉద్యోగులందరనీ రెగ్యులర్ చేయాలని అప్పటి వరకు పే స్కేల్ ఇవ్వాలని, ప్రతి ఉద్యోగికి జీవిత భీమా 20లక్షల సౌకర్యం కల్పించాలని,ఆరోగ్య భీమా 10లక్షలు ఇవ్వాలని,ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు పదవి విరమణ సందర్భంగా బెనిఫిట్స్ క్రింద 20లక్షలు ఇవ్వాలని ప్రభుత్వ, విద్యాశాఖలో వెయిటేజి ఇవ్వాలని, పిటిఐ లకు 12నెలల జీతం ఇవ్వాలని చేస్తున్నా వారి భవిష్యత్తు పోరాటానికి మద్దతు ఇవ్వాలని విజప్తి చేశారు.

గజగజ వణికిపోతున్న తెలుగు రాష్ట్రాలు

- దట్టంగా కమ్మేసిన పొగమంచు

టి మీడియా, డిసెంబర్ 7,హైదరాబాద్ బ్యూరో:
ఇన్నాళ్లు చలి.. ఇప్పుడు పొగమంచు.. తెలుగు రాష్ట్రాలను దట్టమైన పొగమంచు కమ్మేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందుల పడుతున్నారు. పొగమంచు కారణంగా రోడ్డుపై వాహనాలను గుర్తించలేని పరిస్థితి. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.తెలుగు రాష్ట్రాలు చలి తీవ్రతతో గజగజలాడుతున్నాయి. రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్, నల్గొండ, కోనసీమ శ్రీకాకుళం జిల్లాల్లో కనీష్ణ ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండటంతో జనం గజగజ వణికిపోతున్నారు. పొగమంచు, చలితో ప్రజలు ఇళ్లనుంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే.. ఇంకా జనవరి నెలలో ఎలా ఉంటుందోనన్న ఆందోళన ప్రజల్లో కనిపిస్తోంది.మరోవైపు దట్టంగా అలముకున్న పొగ మంచు ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకంటోంది. తెల్లవారుజామును కురుస్తున్న మంచు తుంపరలను ప్రకృతి ప్రేమికులు ఎంజాయ్ చేస్తున్నారు. ఏజెన్సీలో కాశ్మీరును తలపిస్తున్నాయి మంచు కొండలు .అటు ఉత్తరాదిని మంచు దుప్పటి కప్పేసింది.. జమ్మూకశ్మీర్, హిమాచల్‌లోని చాలా ప్రాంతాల్లో విపరీతంగా మంచు పడుతోంది. దీంతో ఆయా ప్రాంతాలు కనుచూపు మేర శ్వేత వర్ణంతో ఆకట్టుకుంటున్నాయి. ఎటుచూసినా మంచు దుప్పటి పరుచుకుని ఆహ్లాదంగా కనిపిస్తున్నాయి. అడుగుల మేర పేరుకుపోయిన మంచుతో పర్యాటకులను ఆహ్వానిస్తున్నాయి. పర్యాటకులు ఈ శీతల వాతావరణాన్ని ఆస్వాదిస్తూ మంచులో ఆటలాడుతూ తెగ ఎంజాయ్ చేస్తున్నారు.

అండర్ 19 వాలీబాల్ పోటీలకు

- మోడల్ స్కూల్ కళాశాల విద్యార్థులు

టీ మీడియా డిశంబర్ 7:ధర్మారం,
మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఇంటర్ సీఈసీ ప్రథమ సంవత్సరంచదువుతున్న విద్యార్థులు బి హానిక,బి సింధు ప్రియ రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ వాలీబాల్ అండర్ 19 పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఈరవేణి రాజకుమార్ మాట్లాడుతూ గత నెలలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి ఆటల పోటీల్లో మంచిప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం మా స్కూల్ కు గర్వకారణం అని ఈ నెల10వ తేదీ నుండి13వ తేదీవరకు మహబూబ్ నగర్ జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ అండర్ 19 వాలీబాల్ పోటీలల్లో విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు.విద్యార్థులను ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ వ్యాయమాఉపాధ్యాయులు కొమురయ్య ఎం. సంజీవరావు ఉపాధ్యాయులు అభినందించి ఆనందం వ్యక్త పరిచారు.

మహిళా ఆర్థిక స్వావలాంబనానే కాంగ్రెస్ ధ్యేయం

- ఐదేళ్లలో కోటీశ్వరులను చేయడమే లక్ష్యం
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 7, వనపర్తి బ్యూరో :
వనపర్తి మండలం నాచహల్లి గ్రామంలో నూతన మహిళా సమైక్య భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మహిళా ఆర్థికస్వావలంబననే పరమావధిగా ముందుకెళుతుందని ఎమ్మెల్యే అన్నారు.గ్రామంలో నూతనంగా నిర్మించిన ఈ మహిళా సమాఖ్య భవనాన్ని మహిళలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ ఈఈ మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల బలోపేతంపై ప్రభుత్వం దృష్టి

- ఎమ్మెల్యే మేఘారెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 7, వనపర్తి బ్యూరో :
తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీల బలోపేతానికి పెద్దపీట వేసిందని ఈ క్రమంలో వనపర్తి జిల్లా పరిధిలోని 364 అంగన్వాడి కేంద్రాలకు పాఠ్యపుస్తకాలు, టేబుల్స్, విద్యార్థులకు పాఠశాల దుస్తులు ఎలాంటి సమస్య లేకుండా ముందస్తుగానే అందజేసిందని ఎమ్మెల్యే మేఘా రెడ్డి పేర్కొన్నారు.వనపర్తి మండలం కందిరీగ తండాలో శనివారం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి అంగన్వాడి మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు, దుస్తువులు పాఠ్యపుస్తకాలు కేంద్రానికి టేబుల్స్ను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలను బలోపేతం చేస్తున్నామని గ్రామీణ స్థాయిలోనే జాతీయస్థాయి విద్యను అందించేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని, ఈ కార్యచరణ ఫలితమే ప్రతి మండలంలో ఏర్పాటు చేసే ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్బులని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిడిపిఓ హజీరా, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ నాగరాజు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే ప్రారంభం కావాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

టీ మీడియా, డిసెంబర్ 7, వనపర్తి బ్యూరో :
జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే ప్రారంభం కావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.శనివారం ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే ప్రక్రియను పరిశీలించేందుకు వనపర్తి మండల పరిధిలోని రాజపేట గ్రామంలో పర్యటించారు. పంచాయతీ కార్యదర్శి సర్వే చేస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. ఆ తర్వాత కలెక్టర్ సొంతంగా యాప్ ద్వారా ఒక ఇంటిని సర్వే చేసి పరిశీలించారు. అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి చేకూర్చడమే దీని ముఖ్య ఉద్దేశమని కాబట్టి జాగ్రత్తగా వివరాల నమోదు చేయాలన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే వెంటనే ప్రారంభం కావాలని ఆదేశించారు. సర్వేలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూసుకోవాలని అన్నారు. సర్వేయర్లు ప్రతిరోజు నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఇళ్ల వద్దకు వెళ్ళినప్పుడు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఇంటి స్థలం పత్రాలను సరిగ్గా పరిశీలించాలని చెప్పారు. రాబోయే 15 రోజుల్లో సర్వే పూర్తి కావాలని సూచించారు. జడ్పి సీఈఓ యాదయ్య, తాసిల్దార్ రమేష్ రెడ్డి, ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం

- హెూం గార్డ్స్ ఆర్గనైజేషన్ వనపర్తి జిల్లా

టీ మీడియా, డిసెంబర్ 7, వనపర్తి బ్యూరో :
వనపర్తి డిసెంబర్ 6 హెూం గార్డ్స్ 62 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో విధులు నిర్వర్తిస్తున్న హెూంగార్డ్ తమకు గౌరవ వేతనం పెంచిన అందువల్ల కృతజ్ఞతగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెూంగార్డ్ జీతాలను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని హెూంగార్డ్స్ చాలా సంతోషాలను వ్యక్తం చేస్తూ వారి వారి కార్యాలయాలలో పాలాభిషేకాలు చేశారు. హెూంగార్డ్స్ పట్ల ఆత్మీయతను చాటుతూ, రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు ఈ క్రింది విధంగా వున్నాయి. హెూంగార్డుల దినభత్యం రూ. 921 నుండి రూ. 1000కి పెంపు, వీక్లీ పరేడ్ అలవెన్స్ నెలకు రూ. 100 నుండి రూ. 200కి పెంపు.విధుల నిర్వహణలో సహజ మరణం పొందినా లేదా ప్రమాదవశాత్తు మరణం కలిగిన హెూం గార్డ్స్ కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేయడం. ఇవే కాకుండా, ఆరోగ్యశ్రీ , హెల్త్ స్కీ ను హెూం గార్డ్స్ కు వర్తింపచేసే విషయాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నది.ఇవన్ని కూడ జనవరి నెల 2025 నుండి అమలు లోనికి వస్తాయి.

ముంచుకొస్తోన్న ముప్పు..

- ఏపీకి వాతావరణ శాఖ అలెర్ట్

టి మీడియా, డిసెంబర్ 7,అమరావతి:
హిందూ మహాసముద్రం, దాని పక్కనే ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు తీర ప్రాంతాల్లో వర్షాలు పడే అవకాశం ఉంది. ఇకపోతే శనివారం నాటికి దక్షిణ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశలో కదులుతూ, ఈ నెల 12 నాటికి శ్రీలంక, తమిళనాడు తీరాలకు చేరుకునే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు.ఈ అభివృద్ధి చెందుతున్న వాతావరణ నమూనా ఫలితంగా, నవంబర్ 11, 12 తేదీల్లో తమిళనాడులో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. 12వ తేదీన దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అల్పపీడన ప్రాంతం తుఫానుగా పరిణామం చెందే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. అల్పపీడన ప్రాంతం ఏర్పడిన తర్వాత దీనిపై స్పష్టత రానుంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఇక శనివారం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామ రాజు, విశాఖపట్నం, అనకాపల్లి మరియు కాకినాడ జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

కేజీబీవీను సందర్శించిన మహిళ అధ్యక్షురాలు

టీ మీడియా, డిసెంబర్ 7 ,చిన్నంబావి:
చిన్నంబావి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆదేశాల మేరకు మండలం లోని కేజీబీవీ పా

రాములమ్మ ఎందుకీ మౌనం?

• రాజకీయ అడుగులు తడబడ్డాయా..?

టి మీడియా, డిసెంబర్ 7,హైదరాబాద్ బ్యూరో:

ఆమె యాక్టర్ కమ్ పొలిటిషియన్.. నాడు ఎన్నో హిట్ మూవీస్ చేశారు. ఆ తర్వాత పొలిటికల్‌గా రాణించారు. ఎందుకో ఆమె ఈ మధ్య పెద్దగా కనిపించడం లేదు. అటు సినిమాల్లోనూ%ూ% ఇటు రాజకీయాల్లోనూ ఆమె సైలెంట్ అయ్యారు. దీంతో ఆమె రాజకీయ అడుగులు తడబడ్డాయా ? సినిమాల్లో సెకండ్ ఇన్నింగ్స్ కలిసిరావడం లేదా ? గాడ్ ఫాదర్స్ లేకపోవడంతోనే ఆమె ప్రగుల్స్ ఫేస్ చేస్తున్నారా ? అన్న చర్చ మొదలైంది.ప్రతిఘటన.. కర్తవ్యం.. రాములమ్మ.. ఇలా ఎన్నో హిట్ మూవీల్లో నటించి మాస్ ఇమేజ్ తెచ్చుకున్న విజయశాంతి.. ఈ మధ్య ఎక్కడా కనిపించడం లేదు. సరిలేరూ నీకేవ్వరూ చిత్రంతో సినిమాల్లో సెకండ్ ఇన్నింగ్స్ మొదలుపెట్టినా.. ఆ తర్వాత మాయమైపోయారు. సినిమాల్లో సక్సెస్ ఫుల్ గా రాణించినా.. పొలిటికల్‌గా మాత్రం ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారు. ఎదుర్కొంటున్నారు కూడా..!సినిమా రంగంలో మంచి హవా కొనసాగుతున్న రోజుల్లోనే పొలిటికల్ అరంగ్రేట్ చేసి, భారతీయ జనతా పార్టీలో చేరారు. బీజేపీ జాతీయ నేత ఎల్.కే.అద్వానీకి దగ్గరగా పనిచేశారు. అద్వానీ రథయాత్రల్లో పాల్గొన్నారు. ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల్లో భాగంగా బీజేపీకి గుడ్ బై చెప్పారు. తల్లి తెలంగాణ పార్టీ స్థాపించి ప్రత్యేక రాష్ట్రం కోసవ పోరాటం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పార్టీని అప్పటి టీఆర్ఎస్‌లో విలీనం చేశారు. కేసీఆర్ స్వయంగా విజయశాంతిని పదో చెల్లిగా అభివర్ణించారు.అప్పటి టీఆర్ఎస్ నుంచి మెదక్ లోక్‌సభ సభ్యురాలుగా విజయం సాధించారు. తెలంగాణ బిల్లు పార్లమెంట్ లో పెట్టిన సందర్భంలో ఆమె బీఆర్ఎస్ నుంచి లోక్‌సభలో ఉన్న ఏకైక ఎంపీ. ఆ తర్వాత కేసీఆర్.. ఆమెను పార్టీ నుంచి పక్కన పెట్టారు. వెంటనే విజయశాంతి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. 2018 ఎన్నికలలో కాంగ్రెస్ ప్రచార కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. మళ్లీ పొలిటికల్ గా మళ్లీ టర్న్ తీసుకున్నారు. 2019 ఎన్నికలు ముగిసిన వెంటనే.. మళ్లీ బీజేపీ గూటికి చేరుకున్నారు విజయశాంతి. మునుగోడు ఉప ఎన్నిక ముందు వరకు బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా బాధ్యతలు నిర్వర్తించారు. మునుగోడు ఉప ఎన్నిక ముగిసిన వెంటనే%ూ% ఆమె మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరారు.హస్తం పార్టీలో చేరిన తర్వాత ఆమెకు పెద్దగా ప్రయారిటీ మాత్రం దక్కలేదు. పార్టీ నేతలు ఆమెను ఎవరూ పట్టించుకున్న దాఖలాలు కూడా లేవు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన కొత్తలో సోషల్ మీడియా వేదిక ఎక్స్ లో ట్వీట్లు చేస్తూ.. నేనున్నాను అని గుర్తు చేస్తూ ఉండేది. ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు ఎవరూ ఆమెను పట్టించుకోవడం లేదట. దీంతో రాములమ్మది రాజకీయ అధ్యాయం ముగిసినట్లేనా ? అన్న చర్చ పార్టీలో నడుస్తోంది. పార్టీలు తరచూ మారడం ఆమెకు పెద్ద మైనస్ గా మారినట్లు చెప్పుకుంటున్నారు. రాజకీయాల్లో అడుగులు తడబడితే ఎలా ఉంటుందో చెప్పడానికి విజయశాంతి బెస్ట్ ఎంగ్జాపుల్ అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

ప్రజల హృదయాలనుగెల్చుకున్నా బచ్చురాము

• పీస్ ఆఫ్ కౌన్సిల్ డాక్టరేట్ ప్రధానం

టీ మీడియా, డిసెంబర్ 7, వనపర్తి బ్యూరో :

ఆర్యవైశ్య వనపర్తి ముద్దుబిడ్డ బచ్చురాము కు తమిళనాడు ఊటీలో యూనిటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ పీస్ ఆఫ్ కౌన్సిల్ డిఅర్ డాక్టరేట్ ఇవ్వడం జరిగింది. వనపర్తి పట్టణంలో ప్రజల హృదయాలను సంపాదించుకున్న బచ్చురాము ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు దగ్గరగా హృదయంతో మాట్లాడుతూ వారికి ఏమి అవసరం ఉన్నా ఒక్కసారి ఫోన్ చేస్తే చాలు నేనున్నా వస్తున్న అంటూ సమస్య తీరే వరకు వెంబడి ఉండి పరిష్కారం చేస్తారు. బచ్చురాము వనపర్తి పట్టణ ప్రజలకు శనివారం వనపర్తి బచ్చు రాముకి ఆల్ ఇండియా అసోసియేషన్ వారు డాక్టరేట అవార్డు 19 రాష్ట్రాల్లో కలిపి ఊటీలో ఇవ్వడం జరిగింది. వనపర్తి పట్టణ ప్రజలందరూ డాక్టరేట్ పట్టా రావడంతో హర్షిస్తున్నారు.వనపర్తిని పర్యాటక కేంద్రంగా ప్రకటించాలని దాదాపు ప్రతి అమావాస్యకు నాలుగైదు సార్లు ప్రజలకు, అన్నదాన కార్యక్రమాలు చేయడం జరిగింది. 2004 లో బిజెపి పార్టీకి ఎంపీ జితేందర్ రెడ్డి కి టికెట్ ఇవ్వనందుకు బిజెపి కెల్లి కచ్చితంగా ఇవ్వాలని ప్రాణ త్యాగం వెనుకాడ లేదు. 2016లో రాష్ట్ర అధ్యక్షుడు బిజెపి కిషన్ రెడ్డి చేతుల మీదుగా వనపర్తి మున్సిపల్ కార్మికులకు ఉచితంగా బట్టలు ఇవ్వడం జరిగింది. దాదాపు 250 మందికి మున్సిపల్ కార్మికులకు , సిబ్బందికి దాదాపు 30 నుండి 50 మందికి హెూం గార్డ్స్ కు హెల్మెట్లు ఇవ్వడం జరిగింది. కరోనా సమయంలో పేద ప్రజలకు నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది. తొమ్మిది రోజులు కరోనా సమయంలో ఉచితంగా పోలీసు సిబ్బందికి, మున్సిపల్ కార్మికులకు ఇతర రాష్ట్రాలకు వెళ్లి వచ్చిన పేద ప్రజలకు భోజనాలు కానీ టిఫిన్ కానీ పెట్టడం జరిగింది. బిజెపి పార్టీలో ప్రచార కార్యదర్శి నుండి వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షులుగా 2023 ఎన్నిక అయినా అప్పటి నుంచి నిరంతరం ప్రజల కొరకు పోరాటం సాగిస్తున్నారు. ఇప్పటి వరకు ఆర్టీసీ బస్టాండులో మహిళలకు సులభ్ కాంప్లెక్స్ కట్టడానికి వనపర్తి డిఎంకి, మహాబూబూనగర్ డిఎంకి , హైదరాబాద్ ఆర్టీసీ చైర్మన్ సజ్జనార్ కి వనపర్తి సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అప్పటి నుండి వనపర్తి ఆర్టీసీపై మహిళలకు కాంప్లెక్స్, పాత బస్టాండ్ అభివృద్ధిలకు త్వరగా తయారు కావడం జరిగింది. ఒకరోజు దీక్ష చేయడం గుడికి దారి ఏర్పాటు చేయడంలో మెకానిక్ శ్రీనన్నతో కలిసి పనిచేయడం జరిగింది. మున్సిపాలిటీ సిబ్బందికి జీతాల విషయంలో దీక్ష చేయడం జరిగింది.అదే విధంగా హాస్టల్ విద్యార్థులకు సరైన భోజనం ఇవ్వాలని తనిఖీ చేయడం , ప్రభుత్వ హాస్పిటల్ లో సరైన సదుపాయం ప్రజలకు అందించాలని డాక్టర్ బంగారయ్యని కోరడం, గత 9 సంవత్సరాలుగా రేషన్ డీలర్ల అధ్యక్షునిగా ఎన్నో పోరాటాలు చేసి 70 రూపాయలు ఉన్న కమిషన్ 140 రూపాయల కమిషన్ సాధించే దిశగా ఎన్నో పోరాటాలు చేసి ప్రభుత్వానికి నివేదికలు అందించడం జరిగింది. 140 రూపాయలు క్వింటాల్కు సాధించడం జరిగింది. ఈ విధంగా వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము బిజెపి ఈ విధంగా వనపర్తి లో బిజెపి పార్టీని బలోపేతం చేయాలని సంవత్సర కాలంలో ఎమ్మెల్యే ఎలక్షన్లో, ఎంపీ ఎలక్షన్లో వనపర్తిని చరిత్ర సృష్టించడం జరిగింది. 17వేల ఓట్ల పైచిలుకు ఎంతో పట్టుదలతో ప్రజలను అవగాహన కల్పించి ఆర్యవైశ్యులతో ప్రేమతో ఓట్లతో సాధించడం వనపర్తి బిజెపి పార్టీ పిలుపు మేరకు సభ్యత్వాలు 10000 దాటిన ఘనత వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము కి దక్కింది. పట్టణ ప్రజల మీద సమస్యల పైన నిత్యం పోరాడుతూ ఉంటా అని హామీ ఇవ్వడం జరిగింది.



ఘనంగా సుబ్రమణ్య స్వామి షష్టి వేడుకలు

టీ మీడియా,డిసెంబర్ 7, వనపర్తి బ్యూటీ :

సుబ్రమణ్య స్వామి షష్టి సందర్భంగా ముత్తుకృష్ణ గురుస్వామి ఆధ్వర్యములో వాకిటి. శ్రీధర్, నందిమల్ల. అశోక్,కె. వి.ఆర్, ఉంగ్లమ్. తిరుమల్ గురుస్వాముల పర్యవేక్షణలో గణపతి ఆలయం నుండి అధ్యక్షులు మారం. బాలకృష్ణ,నగేష్ జెండా ఊపి పాలకావడితో బయలుదేరిన భక్తుల ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముత్తు కృష్ణ, వాకిటి.శ్రీధర్ గురు స్వాములు మాట్లాడుతూ 12 ఏండ్లుగా భక్తుల కోరికలు నెరవేరాలని కావాడితో సుబ్రమణ్య స్వామికి అభిషేకాలు నిర్వహిస్తున్నాము అని అన్నారు.సుబ్రమణ్య స్వామినీ దర్శించడం వల్ల కుజదోషం తొలగి, ఉద్యోగాలు వచ్చి, మనశ్శాంతి వంటి రుగ్మతలు తొలగుతాయని అన్ని విధాలుగా శుభప్రదంగా ఉంటుంది

అని అన్నారు.

ప్రయాణికుల పట్ల ఆప్యాయతతో వ్యవహరించాలి

• ఆటో యూనియన్ కార్యవర్గాన్ని సన్మానించిన మాజీ మంత్రి

టీ మీడియా, డిసెంబర్ 7, వనపర్తి బ్యూరో :

భారత రాష్ట్ర సమితి కార్మిక సంఘం (బి.ఆర్.ఎస్.కె. వి)ఆటో యూనియన్ నూతన అధ్యక్షునిగా తాత రాములు, ప్రధాన కార్యదర్శిగా జంగిడి.వెంకటయ్య ఎన్నికైనందుకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో అధ్యక్ష, కార్యదర్శులను సన్మానించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రయాణికుల పట్ల ఆప్యాయతతో వ్యవహరించాలి అని ప్రయాణికులను దేవుళ్ళుగా భావించాలి అని అన్నారు.ప్రభుత్వం ఆటో కార్మికులను ఆదుకోవాలని వారికిచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.కె.సి.ఆర్ హయాములో కార్మిక సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు అని అనేక చోట్ల కార్మిక భవనాలు నిర్మించామని వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.నూతన కార్యవర్గాన్నికి అభినందనలు తెలిపిన రావుల.నూతనంగా ఎన్నికైన ఆటో యూనియన్ కార్యవర్గాన్ని ఫోన్ ద్వారా రావుల చంద్రశేఖరరెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్, నందిమల్ల.అశోక్, ఉంగ్లమ్. తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, జాత్రీ నాయక్, నీల స్వామి, గౌడ నాయక్, చిట్యాల.రాము,జె.శ్రీనివాసులు,

యాదయ్య, రాములు, శ్రీను,మన్నెం తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

• దయానంద్ ముదిరాజ్

టీ మీడియా, డిసెంబర్ 7, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణంలో విద్యా శాఖలో పనిచేస్తున్న (తెలంగాణ సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఇచ్చిన న్యాయమైన హామీ లను నెరవేర్చాలని సమగ్ర శిక్షా ఉద్యోగులు చేస్తున్న రిలే నిరాహారా దీక్ష లో పాల్గొన వనపర్తి నియోజకవర్గ కంటెస్టేడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ పాల్గొన్నారు.సమగ్ర శిక్ష విద్యావిభాగం లో నేడు కాంట్రాక్ట్ ఉద్యోగుల పాత్ర కీలకం.సమగ్ర శిక్షా ఉద్యోగులు విద్యా విభాగంలో తీసుకున్న జీతానికి చేస్తున్న పనికి చాలా వ్యత్యాసం ఉంది. ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత గ్రాడ్యుయేట్స్, మేధావులను మల్లి ఇలా దీక్షలో చూడటం బాధకరంగా ఉందని తెలిపారు. ఇచ్చిన హామీ లు నెరవేర్చుటలో ప్రభుత్వం హుందాగా ఉండాలి.ప్రభుత్వం ప్రజలతో తస్సంబంధాలు బలోపేతంగా ఉండాలని కోరారు. సమగ్ర శిక్షా ఉద్యోగులకు మినిమం పే స్కేల్ , ఆరోగ్యభీమా, ఉద్యోగ భద్రత అంశాలపై వీలైన త్వరగా అమలు చెయ్యాలని కోరారు.

శుభకార్యాలకు హాజరైన మాజీ మంత్రి

టీ మీడియా, డిసెంబర్ 7, వనపర్తి బ్యూరో :

వనపర్తి నియోజకవర్గ పరిధిలోనీ పెద్దమందడి మండలం అడ్డాకుల మండలలో బలీదుపల్లి %ఉ% మోజర్ల గ్రామలలో పలు శుభకార్యాలకు హాజరై నూతన జంటలను ఆశీర్వదించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి .మాజీ మంత్రి వెంట పెద్దమందడి , అడ్డాకుల మండలలా మాజీ జడ్పీటీసీ లు మాజీ ఎంపీపీలు మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీ లు పలు గ్రామల బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు అన్ని విభాగల అధ్యక్షులు కార్యదర్శులు సోషల్ మీడియా అధ్యక్షులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ,మీడియా సోదరులు ఉన్నారు .

మైనార్టీ సోషల్ వెల్ఫేర్ గురుకులాలను సందర్శించిన బీఆర్ఎస్వీ నేతలు

టీ మీడియా, డిసెంబర్ 7, వనపర్తి బ్యూరో :

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మాజీ మాజీ గురుకులాల కార్యదర్శి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు గురుకులాల బాట కార్యక్రమంలో భాగంగా శనివారం వనపర్తి జిల్లా మైనార్టీ గురుకుల బాలుర, బాలికల, పాఠశాల కళాశాలలను పెద్దమందడి కి చెందిన సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను నాగవరం దగ్గర బీఆర్ఎస్వీ నాయకులు సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాలను సందర్శించిన నాయకులు రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితితులలో హాస్టల్లో పుడ్ పాయిజాన్ జరిగి విద్యార్థులు ఎందరో అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు.పాఠశాలలకు వచ్చే కూరగాయలు, వంట సామాను, బియ్యం ఇవన్నీ కరెక్ట్ గా ఉండాలని, సరిగ్గా వండాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పురుగులు, బొద్దింకలు లేకుండా పుష్టికరమైన భోజనం అందించేలా చూడాలని, విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించరాదాని పాఠశాల ప్రిన్సిపాల్ , వంట మనుషులకు చెప్పడం జరిగింది. అనంతరం విద్యార్థులకు పరిశుభ్రంగా ఉండాలని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో స్టోర్ రూమ్ ను, కూరగాయలు ఉండే గదిని, వండిన భోజనాన్ని, కూరలను చూడడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూర్యవంశం గిరి, జలీల్,బీఆర్ఎస్వీ జిల్లా ఇంచార్జి శివ యాదవ్,జిల్లా కో ఆర్డినేటర్ హేమంత్, రాష్ట్ర నాయకులు యస్.శ్రావణ్ కుమార్,మున్సిపల్ కో అప్షన్ ఇమ్రాన్, అమరేందర్, శివ ప్రసాద్, లక్ష్మణ్ గౌడ్, నవాజ్, షరీఫ్, అఖిలేందర్,ముద్దసర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి ఆకస్మిక మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి

• ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి •

హుటాహుటిన జిల్లా ఆస్పత్రికి

టీ మీడియా, డిసెంబర్ 7, వనపర్తి బ్యూరో :

పెద్దమందడి మండలం బలిజపల్లి గ్రామ ఉన్నత పాఠశాలలో ఆటలాడుతూ అస్వస్థతకు గురై మృతి చెందిన విద్యార్థి సాయి పుతిన్ కుటుంబ సభ్యులను శనివారం సాయంత్రం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. పెద్దమందడి మండలం బలిజపల్లి– జంగమయ్యపల్లి జంట గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న సాయి పుత్తిన్ అనే విద్యార్థి పాఠశాలలో నిర్వహించిన ఆట పోటీలలో పాల్గొని ఆటలాడుతూ అస్వస్థతకు గురయ్యాడు.విషయం తెలుసుకున్న ఉపాధ్యాయులు తమ కుమారుడు అస్వస్థకు గురయ్యాడని ముందరి తండా కు చెందిన తల్లిదండ్రులు నీలమ్మ, రవి కి సమాచారం అందించారు.విషయం తెలుసుకున్న తల్లి నీలమ్మ వెంటనే పాఠశాలకు వెళ్లి తన కుమారుడితో మాట్లాడింది.తనకు ఏం కాలేదని ఆట ఆడిన సమయంలో కాస్త కళ్ళు తిరిగినట్లుగా ఉందని ఇప్పుడు బాగానే ఉన్నానని కుమారుడు తల్లితో చెప్పి నువ్వు ఇంటికి వెళ్ళు అనడంతో తల్లిని తిరిగి ఇంటికి వెళ్ళిపోయింది.అనంతరం విద్యార్థులు కలిసి భోజనం చేసిన సాయి పుతిన్ మళ్లీ తోటి విద్యార్థులు కలిసి ఆడుతున్న క్రమంలో ఒక్కసారిగా కళ్ళు తిరిగి కింద పడిపోయాడు.దాంతో అక్కడి ఉపాధ్యాయులు హుటాహుటిన విద్యార్థిని వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో విద్యార్థికి వైద్య పరీక్షలు చేసిన వైద్యులు అప్పటికే విద్యార్థి మృతి చెందినట్లు నిర్ధారించినట్లు కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు వివరించారు.వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే అధికారులు ఆర్డిఓ, ఎమ్మార్వో, ఎస్సై , డిఏంహెచ్ఓ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో మాట్లాడారు.విద్యార్థి మృతిపట్ల పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలబడేలా తగు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే వారికి ఆదేశాలు జారీ చేశారు.కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల నిర్ణయం ప్రకారమే తుది నిర్ణయం తీసుకోబడుతుందని ఇందులో ఎవరి బలవంతపు నిర్ణయాలు ఉండకూడదని మీరు మీ నిర్ణయాన్ని స్వేచ్ఛగా చెప్పవచ్చునని ఎమ్మెల్యే వారికి సూచించారు.మీకు ఎలాంటి సమస్య ఉన్న 24 గంటలు నేను అందుబాటులో ఉంటానని కుటుంబానికి సైతం అన్ని విధాల తోడ్పాటు అందిస్తానని ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు.

ఉదయ సముద్రం లిఫ్ట్..

-లక్ష ఎకరాలకు సాగునీరు

-ప్రారంబించిన సిఎం రేవంత్

టీ మీడియా, డిసెంబర్ 7, నల్గొండ : నల్గొండ, నకిరేకల్, మునుగోడు, తుంగతుర్తి నియోజకవర్గాల్లో లక్ష ఎకరాలకు సాగునీరందించే ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ పైలాన్‌ను నల్గొండ జిల్లా నార్కెట్ పల్లి మండలం బ్రాహ్మణ వెల్లేముల వద్ద శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం ఆయన బ్రాహ్మణ వెల్లేముల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో పూజలు చేశారు. రూ.674.67 కోట్ల అంచనాతో చేపట్టిన ఈ ప్రాజెక్టులో భాగంగా ఇప్పటివరకు 469 కోట్లు ఖర్చయ్యాయి. ఈ పథకం కింద దాదాపు అన్ని ప్రధాన పనులు పూర్తయ్యాయి, కాగా బ్యాలెన్సింగ్ నెట్ వర్క్ పనులు మాత్రం పెండింగ్ లో ఉన్నాయి.ఈ పనుల పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి మొదటి విడతలో బ్రాహ్మణ వెల్లెముల ద్వారా 50 వేల ఎకరాలకు సాగు నీరు అందించనున్నారు. నల్గొండ జిల్లా లోని నార్కెట్ పల్లి, నల్గొండ, జగిత్యాల, మునుగోడు, రామన్నపేట, కట్టంగూరు, శాలి గౌరారం మండలాలలోని లక్ష ఎకరాలు సాగవుతుంది.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుట్ట సుఖేందర్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, నల్గొండ, భువనగిరి ఎంపిలు కుందూర్ జయవీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎంఎల్ఎలు వేముల వీరేశం, రాజగోపాల్ రెడ్డి, బాలు నాయక్, బీర్ల ఐలయ్య, మందుల శామ్యూల్, నేతి విధ్యా సాగర్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్, జిల్లా ప్రాజక్టుల ఈ ఎన్ సి అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత అక్యుప్రెషర్ థెరపి,నాచురోపతి క్యాంప్ ప్రారంభం

టీ మీడియా డిశంబర్ 7: ధర్మారం

మండల కేంద్రంలో శనివారం అలయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం ఆధ్వర్యంలో ఉచిత అక్యుప్రెషర్ థెరపి,నాచురోపతి క్యాంపు ప్రారంభించారు. ఇంటర్నేషనల్ జాయింట్ ట్రెజరర్ అండ్ బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ సిరిపురంసత్యనారాణ సహాయ సహకారంతో, రీజనల్ చైర్మన్ తాళ్లపల్లి సురేందర్ గౌడ్, జోన్ చైర్మన్ ఎలగందుల అశోక్ కార్యవర్గ సభ్యుల సమక్షంలో మహాలక్ష్మి హాస్పటల్ లో, థెరపిస్టు డాక్టర్లు సిఆర్ చౌదరి,రేవంత్ చౌదరి,మహేంద్ర సింగ్,డాక్టర్ల పర్యవేక్షణలో ఉచిత ఆక్యుప్రెషర్ క్యాంపునుప్రారంభించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మామిడిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 7వ తేదీ నుండి,12వ తేదీ వరకు ఉచిత చికిత్సలు మెడ నొప్పి,హార్ట్ ప్రాబ్లం, తలనొప్పి,కీళ్ల నొప్పులు,కంటి సమస్యలు,రక్తపోటు, మదుమోహం,అసిడిటీ, మోకాళ్ళ నొప్పులు,నడుము నొప్పి,నిద్రలేమి,అధిక బరువు,చెవి,ముక్కు, ఇంకా అనేక సంబంధిత సమస్యలకు ఉచితంగా చికిత్స అందిస్తారని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మొదటి రోజు ఉచిత క్యాంపు ప్రారంభించిన సందర్భంగా ధర్మారం పరిసర ప్రాంతాల నుండి 50 మంది రోగులు ఉచితంగా చికిత్స తీసుకున్నట్లు డాక్టర్ల బృందం తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మామిడి శెట్టి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి ఎలిగేటి మహేందర్,కోశాధికారి తోడేటి మురళి గౌడ్,పిఆర్ఓ కందుల సతీష్ ,ఉపాధ్యక్షులు బైరి చంద్రమౌళి,ఎండి బాబా, బొల్లం మల్లేశం,ముఖ్య అతిథులు రీజినల్ చైర్మన్ తాళ్లపల్లి సురేందర్ గౌడ్,జోన్ చైర్మన్ ఎలగందుల అశోక్,డాక్టర్లు,సిబ్బంది, రోగులు తదితరులు పాల్గొన్నారు.

కోడెలను విక్రయించినట్లు వార్తల్లో నిజం లేదు

పుకార్లను మంత్రి సురేఖ కొట్టి పారేశారు. సాధారణంగా తన వద్దకు వచ్చే దరఖాస్తులను పరిశీలించమని సంబంధింత అధికారులకు సూచిస్తుంటామని, కోడెల పంపిణీకి సంబంధించి వచ్చిన దరఖాస్తులను అదే విధంగా పంపించామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. దేవస్థానం అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే రైతులకు కోడెలను పంపిణీ చేసారని మంత్రి పునరుద్ఘాటించారు. ఇందులో ఎలాంటి అవకతవకలు, అక్రమాలు జరగలేదని మంత్రి సురేఖ తేల్చి చెప్పారు. వేములవాడ రాజరాజేశ్వర దేవస్థానంలోని ప్రతి కోడెకు శాశ్వతమైన ట్యాగ్ వుంటుందని, అటువంటి ట్యాగ్ లున్న కోడెలు ఎక్కడా పట్టుబడలేదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి నిజానిజాలను వెల్లడిస్తూ శుక్రవారం రోజున వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఈవో స్పష్టతనిచ్చిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ప్రభుత్వం హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నదని అవాస్తవ ప్రచారం చేస్తూ, సమాజంలో అశాంతిని సృష్టించే అసాంఘిక శక్తులను వెలికితీసి, చట్టపరంగా చర్యలు చేపడతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

అక్రమంగా విక్రయించినట్లు వచ్చిన వార్తల్లో నిజంలేదని ఈఓ కె. వినోద్ రెడ్డి వెల్లడి..

వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని కోడెలను అక్రమంగా విక్రయించినట్లు వచ్చిన వార్తల్లో నిజంలేదని రాజన్న ఆలయ ఈఓ కె వినోద్ రెడ్డి ఖండించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు,దేవస్థానం గోశాల లో కోడెల పంపిణీ దేవాదాయ శాఖ మార్గదర్శకాల ప్రకారమే రైతులకు కోడెలను పంపిణీ చేస్తారని ఈఓ అన్నారు. ఇందులో ఎలాంటి అవకతవకలు, అక్రమాలు జరగలేదని వేములవాడ రాజరాజేశ్వర దేవస్థానంలోని ప్రతి కోడెకు శాశ్వతమైన ట్యాగ్ వుంటుందని,అన్ని పారదర్శకంగానే కోడెల పంపిణీ జరిగిందని తెలియజేసారు.

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఎజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఎజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసేజ్ చేయండి.

GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS MEDIA
epaper,www.tmedia.net.in YouTube facebook